ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 16.07.2024 సమయం: మధ్యాహ్నం 1-10 గంటలు

ముఖ్యాంశాలు

1) రాష్ట్రంలో పారదర్శక ప్రజాహిత పాలన అందించేం దుకు అభివృద్ధినీ-సంక్షేమాన్నీ సమతుల్యం చేస్తూ పురోగమించాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్ల పైనే ఉందనీ ముఖ్యమంత్రి A రేవంత్ రెడ్డి అన్నారు.

2) అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు పదవీ విరమణ ప్రయోజనాలు అందజేయ నున్నట్లు పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ, సీతక్క వెల్లడించారు.

3) రాష్ట్రంలో ఎల్లుండి నుంచి ప్రారంభమయ్యే డీఎస్సీ ఆన్లైన్ పరీక్షల కు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

4) రాగల ఐదు రోజులు రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఓమోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

-------

CM REVENTH REDDY ON COLLECTORS MEETING

రాష్ట్రంలో పారదర్శక ప్రజాహిత పాలన అందించటంలో భాగంగా అభివృద్ధి-సంక్షేమాన్నీ సంతులనం చేస్తూ పురోగమించాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లపైనే ఉందనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ సచివాలయంలో జిల్లాల కలెక్టర్లు , SPలు ఉన్నతాధికారులతో ఈ ఉదయం నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ , క్షేత్ర స్థాయిలో ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలని

ఉద్భోధించారు.  ప్రజావాణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఆరు హామీలను పారదర్శకంగా అమలు చేసే బాధ్యత కలెక్టర్లదేననీ  , రాష్ట్రామ్లో ఉన్నది ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు విశ్వాసం కల్పించాలని దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ప్రజల ఆలోచన ఏంటో తెలుసుకోవాలనీ సూచించారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో విద్యా వ్యవస్థ అత్యంత కీలకమన్నారు.  ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులను ఎప్పటికప్పుడు బాధ్యతగా పర్యవేక్షించాలని చెప్పారు.     ఎన్నికల కోడ్ ముగిసిన పారదర్శకంగా కలెక్టర్ల్ బదిలీలు చేసినట్లు చెప్పిన ముఖ్యమంత్రి ప్రజలకు సరైన సేవలు అందించటానికి వారిని రాష్ట్ర సంస్కృతిలో భాగస్వాములు కావాలని ఉద్బోధించారు. కలెక్టర్లతో ముఖ్యమ్నంత్రి సమావేశం కావటం గత ఏడాది డిసెంబరు తర్వాత ఇదే మొదటిసారి.

-----MSL

DY CM MALLUBHATTI  ON COLLECTORS MEETING

రాష్ట్రంలో అమలయ్యే సంక్షేమ పథకాలను , ప్రజా ప్రభుత్వాన్ని క్షేత్ర స్థాయికి తీసుకువెళ్ళాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కలెక్టర్లకు ఉద్భోదించారు. హైదరాబాద్ సచివాలయంలో జరుగుతున్నా కలెక్టర్లు   ,  పోలీస్ సూపరింటెండ్ల సమావేశంలో    ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజలకు  ,  ప్రభుత్వానికి మధ్య కలెక్టర్లే వారధిగా ఉండాలని సూచించారు. ఇందుకోసం , కలెక్టర్లు విస్తృతంగా క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి  , సమస్యలు పరిష్కరించాలని కోరారు. కొత్త ప్రభుత్వం  అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొన్ని జిల్లాల్లో కింది స్థాయి వరకు చేరటంలేదన్న ఉపముఖ్యమంత్రి ఈ విషయం తమ జిల్లాల పర్యటనల్లో అర్ధమయిందని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని పది లక్షలకు పెంచడం   , మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం   , 200  యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు  , 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని  , అర్హులందరికీ అవి అందేలా చూడాలని ఆదేశించారు.

---MSL

**SEETKKA ON ANGANWADI**

అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు పదవీ విరమణ ప్రయోజనాలు అందజేయనున్నట్లు పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క వెల్లడించారు. హైదరాబాద్ లని రహమత్ నగర్ లో జరిగిన "అమ్మ మాట - అంగన్వాడి బాట" కార్యక్రమంలో ఈ రోజు పాల్గొన్న మంత్రి సీతక్క ఈ విషయం ప్రకటించారు. పదవీ విరమణ పొందే అంగన్వాడీ టీచర్‌కు రెండు లక్షల రూపాయిలు, సహాయకులకు లక్ష రూపాయిల చొప్పున అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై త్వరలో ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు చెప్పారు. అంగన్వాడి సిబ్బందికి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని తెలిపారు. అంతకు ముందు , సాగు భూమి రిజిస్ట్రేషన్ చార్జీలో మహిళా రైతులకు 50 శాతం రాయితీ ఇచ్చే ప్రతిపాదనను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని మంత్రి తెలిపారు. మహీళా రైతు స్వచ్ఛంద సంస్థ ఈ ప్రతిపాదన చేస్తూ వినతి పత్రం ఇవ్వటంతో మంత్రి ఈ మేరకు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా , మంత్రి మాట్లాడుతూ , భూమి అంటే ఆర్థిక వనరు మాత్రమే కాదనీ , అది సమాజంలో అధికారాన్నీ, గౌరవాన్నీ కల్పిస్తుందన్నారు. భూమిపై మహిళలకు యాజమాన్య హక్కులు కల్పించేలా చర్యలు చేపడతామనీ, సాగు భూమి రిజిస్ట్రేషన్ చార్జీల్లో మహిళలకు రాయితీ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామనీ పేర్కొన్నారు.

------MSL

DSC EXAMS

రాష్ట్రంలో ఎల్లుండి నుంచి డీఎస్సీ ఆన్లైన్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. వీటికి సంబంధించిన ఏర్పాట్లను పాఠశాల విద్యాశాఖాధికారులు పూర్తి చేశారు. ప్రతిరోజు పూటకు 13వేల మందికి పైగా పరీక్షలు రాసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే హాల్ టికెట్ల డౌన్లోడ్ ప్రక్రియ మొదలయ్యింది. జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు జరిగే ఈ పరీక్షలకు సుమారు 2 లక్షల 80 వేల మంది అభ్యర్ధులు దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆన్లైన్ కావడంతో ప్రతిరోజూ ఉదయం.. మధ్యాహ్నం రెండు

పూటలా పరీక్షలు పెడుతున్నారు. ఒక్కో షిఫ్టు   13 వేల మంది చొప్పున.. రోజుకు   26 వేల మందికి పైగా అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు.

DESK

BRS PROTOCOL

బిఆర్ఎస్  శాసనసభ్యులు కొందరు పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారనీ   , వారి సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని  BRS శాసనసభ్యుల బృందం స్పీకరు ప్రసాద రావు కు విజ్ఞప్తి చేశారు. అనంతరం పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు  K తారక రామారావు విలేకరులతో మాట్లాడుతూ , కనీసం మూడు నెలల్లో ఫిరాయింపులకు సంబంధించిన పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. ఇందుకు సంబంధించి , సుప్రీం కోర్టు తీర్పు ఉటంకించినట్లు పేర్కొన్నారు. ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ ఫిరాయింపుపై నాలుగు నెలలక్రితమే తాము స్పీకరుకు పిటిషన్ పెట్టుకున్నట్లు ఆయన గుర్తు చేశారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించవద్దని కోరారు.   పార్టీ ఫిరాయించియాన్    10 మంది   MLA  లపై వెంటనే చర్య తీసుకోవాలని కోరారు. కాగా , ప్రజాప్రతినిధులను గౌరవించే ప్రోటోకాల్ ప్రక్రియను ఉల్లంఘించ కుండా అధికారులను ఆదేశించాలని కూడా  BRS పార్టీ శాసన సభ్యులు   స్పీకరు కు విజ్ఞప్తి చేశారు.

---MSL

KMM  OIL  PALM

రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ ను అత్యధిక విస్తీర్ణంలో సాగు చేయడానికి రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తోన్న నేపథ్యంలో ఈ ఏడాది ఖమ్మం జిల్లా వ్యాప్తంగా       11 వేల   500 ఎకరాల్లో ఆయిల్ పామ్ తోటలను వేయించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు ఖమ్మం జిల్లా ఉద్యాన అధికారి బీవీ రమణ చెప్పారు. ఈరోజు      ఖమ్మంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.......ఆయిల్ పామ్ తోట ల పెంపకం భాగంగా రైతులకు         90శాతం రాయితీపై మొక్కలు, అంతరపంట కోసం యాజమాన్యాలకు ఎకరాకు 4 వేల 200 రూపాయల చొప్పున అందిస్తామని తెలిపారు. ఆయిల్ పామ్ ను ఒకసారి నాటు కుంటే సుమారు       30

సంవత్సరాల వరకు దిగుబడి లభిస్తుందని ఆయన వివరించారు. కోతుల బెడద గాని దొంగలు బెడద గానీ ఉండదని , నాలుగు సంవత్సరాల నుంచి దిగుబడి కచ్చితంగా వస్తుందని బీవీరమణ తెలిపారు.

PTC KMM

**సంపూర్ణత అభియాస్ సౌండ్ బైట్**

సంపూర్ణత అభియాన్ లో భా గంగా భూపాల్ పల్లి జిల్లాలో పలిమెల మహ ముత్తారం మండలాలను రెండు బ్లాకులుగా ఏర్పాటు చేసి , మహిళలు, చిన్నారుల ఆరోగ్యం విషయంలో 100% ముందుండేలా ప్రణాళికలు సిద్ధం చేసి తగు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా వైద్య అధికారి డాక్టర్ మధుసూదన్ ఆకాశవాణికి తెలిపారు.

సౌండ్ బైట్

పిటి సి హనుమకొండ జిల్లా

**తెలంగాణ వర్షాలు**

ఆగ్నేయా, పశ్చిమ మధ్య బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాగల 5 రోజుల పాటు రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కతురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంమద్రం తెలిపింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని, ఆ సయంలో గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది.

ఐఎండి

GHMC RAINS

హైదరాబాద్ లో ఈ సాయంత్రం నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ విభాగం హెచ్చరికల మధ్య గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివిధ విభాగాల అధికారులు , డిజాస్టర్

మేనేజ్మెంట్ బృందాలు, NDRF దళాలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ఇబ్బందులు లేకుండా , ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ , హైదరాబాద్ మెట్రోపాలిటిన్ డెవెలప్మెంట్ ఆథారిటీ, జల మండలి అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలకు నీళ్ళు నిల్వ ఉండే 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద బృందాలు ఉండి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

----MSL